BHARATH SAMACHAR DIGITAL

2, నవంబర్ 2026, సోమవారం

భారత్ సమాచార్

ఖాజాపూర్‌లో ఉచిత వైద్య శిబిరం.. గ్రామస్థులకు ఆరోగ్య పరీక్షలు



భారత్ సమాచార్, మెదక్ జిల్లా: గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో చిన్నశంకరంపేట మండలం ఖాజాపూర్ గ్రామంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మమత హాస్పిటల్, బాచుపల్లి వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి గ్రామస్థుల నుంచి మంచి స్పందన లభించింది.

ఈ శిబిరంలో పాల్గొన్న వైద్యులు గ్రామస్థులకు బీపీ, షుగర్‌తో పాటు వివిధ ఆరోగ్య సమస్యలకు సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య సమస్యలను గుర్తించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోనే వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ సందర్భంగా పలువురు గ్రామస్థులు శిబిరానికి హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందించడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్లు జాగృతి, శ్రేయ, ప్రగతి, భవిష్య, ఇన్‌చార్జి అనంతరావు, లోకేష్, స్థానిక సర్పంచ్ బాలస్వామి, కర్రె శ్రీనివాస్, వినయ్ గౌడ్, లకావత్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

© 2026 Bharath Samachar